విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 15 ఆగస్టు, 2024 8 పేజీలు



మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం: ఎస్పీ

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: గంజాయి, మాదకద్రవ్యాలు, అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనే లక్ష్యంగా పోలీస్ శాఖ కార్యాచరణ చేపట్టిందని తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గంజాయి వాడకం వల్ల కలిగే అనర్థాలపై యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంజాయితో ఉన్న ప్రమాదాలను తెలుసుకోవడం చాలా అవసం మని అన్నారు. గంజాయి ఒక ప్రమాదకరమైన పదార్థమని, పిల్లల్ని రక్షించుకోవడానికి, సురక్షితమైన భవిష్యత్తును నిర్మించడానికి ఐక్యంగా పోరాటం చేయాలని కోరారు. మాదక ద్రవ్యాల గురించి తెలిస్తే టోల్ ఫ్రీ 14500, తిరుపతి జిల్లా పోలీస్ వాట్సాప్ నెంబర్ 80999 99977కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచి.. ఖచ్చితమైన సమాచారం ఇచ్చిన వారికి రివార్డు కూడా ఇస్తామని చెప్పారు. గంజాయి వ్యక్తుల ఆరోగ్యం, యువతకు గణనీయమైన ముప్పును కలిగిస్తుందని ఎస్పీ చెప్పారు. గంజాయి వినాశకరమైన పరిణామాల గురించి నిజాన్ని బహిర్గతం చేయడం అవసరం ఉందన్నారు. మెదడు పనితీరుపై దుష్ప్రచారం చేస్తుందని, నరాల బలహీనతకు దారితీస్తుందని చెప్పారు. మాదకద్రవ్యాల వినియోగించడం ఒక వ్యసనంగా మారి, ఆందోళన, నిరాశలకు లోనై మానసిక వైకల్యంలాగా పరిణమించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. నైపుణ్యాలను బలహీనపరిచి, ప్రమాదాలు, మరణాల ప్రమాదాన్ని పెంచడమే కాక శారీరక, మానసిక ఆరోగ్యంపై తెలియని దీర్ఘకాలిక ప్రభావాలు చూపుతాయని అన్నారు. గంజాయి దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోరాటంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు, ప్రజలను కోరారు. సంఘ వ్యతిరేక వ్యక్తులపై చర్యలు తీసుకుని, నేరస్థులకు శిక్ష పడేలా చేస్తామన్నారు.

స్వాతంత్ర్యదిన వేడుకల నిర్వహణపై కలెక్టర్ సమీక్ష

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడుతో కలిసి పరిశీలిస్తూ మాక్ డ్రిల్ రిహార్సల్ నిర్వహణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ వేడుకలకు జెండా పతాక ఆవిష్కరణకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రానున్నారని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించే శకటాలు, వివిధ శాఖల స్టాళ్లు ఏర్పాట్లు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ పక్కాగా చేపట్టాలన్నారు. అలాగే పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో స్టేజ్ డెకరేషన్, పారిశుద్ధ్య నిర్వహణ నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు వచ్చే ప్రజలకు అవసరమైన తాగునీటి, వసతి సీటింగ్ అరేంజ్మెంట్ ఏర్పాటు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య, ఆర్డీఓ పెంచల్ కిషోర్, అడిషనల్ ఎస్పీ విమలాదేవి, తిరుపతి ఆర్డీఓ నిశాంత్ రెడ్డి, డీఆర్డీఏ పీడీ ప్రభావతి, జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్, సంబందిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఐఐటి, ఐసర్ పెండింగ్ పనులను పూర్తి చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : కేంద్ర విద్యా సంస్థలు అయిన ఐఐటి, ఐసర్ కోర్టు పెండింగ్ కేసులు, కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులు వంటి పెండింగ్ అంశాలను మరియు ఇతర సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వెస్ట్ గోదావరి, అనంతపురం కర్నూలు, విశాఖపట్నం గుంటూరు, కృష్ణజిల్లా తదితర కలెక్టర్లతో సమీక్షించగా తిరుపతి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ల్యాండ్ అక్విజేషన్ డిప్యూటీ తాసిల్దారు భాస్కర్ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన సీఐ

విశాలంధ్ర - గుడిపాల : గుడిపాల పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన వెస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్ నాయుడు బుధవారం తనిఖీ చేశారు ఈ సందర్భంగా స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసుల గురించి ఆరా తీశారు గుడిపాల పోలీస్ స్టేషన్ తమిళనాడు సరిహద్దు ప్రాంతం కావడంతో సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని రాత్రి సమయాలలో ముమ్మరంగా గస్తీ చేపట్టాలన్నారు అనంతరం సీఐ శ్రీధర్ నాయుడు ను మరియు ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన రామ్మోహన్‌ను టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు సన్మానించిన వారిలో మండల టిడిపి అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు మాజీ ఎమ్మెల్యే గాంధీ నాయకులు విల్సన్ శంకర్ చౌదరి చల్ల చిట్టి తదితరులు ఉన్నారు.

మహిళలకు రక్షణ కల్పించండి

విశాలాంధ్ర-తొట్టంబేడు: మహిళలకు రక్షణ కల్పించేలా పటిష్టమైన చట్టాలను అమలు పరచాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. తొట్టంబేడు ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం నిర్వహించిన సభనుద్దేశించి ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు చుట్టు గురవయ్య మాట్లాడుతూ మోదీ పాలనలో మహిళలకు భద్రత కరువైందన్నారు. మహిళలను చెరబట్టిన అగంతకులకు మోడీ ప్రభుత్వం కొమ్ముకాసిందని విమర్శించారు. కలకత్తాలో ఓ మెడికల్ కాలేజీ జూనియర్ డాక్టర్ పై అత్యాచారం చేసి దారుణంగా హతమార్చిన ఘటనలో నిందితుడిని ఇప్పటివరకు పట్టుకోలేదని విమర్శించారు. ఇకనైనా నిందితున్ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నాగరాజు, సుకుమార్, శశి, సాయి, హేమంత్, శ్యామ్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు మాంసం విక్రయాలు బంద్

విశాలంధ్ర - నాయుడుపేట : స్వతంత్రదినోత్సవం పురస్కరించుకుని నేడు నాయుడుపేట పట్టణపరిధిలో పూర్తిగా మాంస విక్రయాలను రద్దు చేస్తున్నట్లు బుధవారం నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ జనార్దన్ రెడ్డి తెలియజేశారు. మాంసం విక్రయ స్టాల్స్ నందు మాంసం విక్రయిస్తే చర్యలు తప్పవని తెలియజేశారు. హెటల్స్,ె స్టారెంట్స్ నందు మాంసాహారం విక్రయిస్తే హోటల్, రెస్టారెంట్లు సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు.

31న జరిగే ప్రజా కళా ఉత్సవాలను జయప్రదం చేయండి

-చిన్నం పెంచలయ్య

విశాలాంధ్ర-(శ్రీకాళహస్తి): శ్రీకాళహస్తి పట్టణంలోని అంబేడ్కర్ భవన్ లో ఈ నెల 31వ తేదీ శనివారం నిర్వహించనున్న జానపద ప్రజా కళా ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య కోరారు. శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలులో బుధవారం భజన కోలాటం కళాకారులచే కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో కనుమరుగైపోతున్న గ్రామీణ జానపద కళాకారులైన పండరి భజన, బృందావన భజన, చెక్కభజన, కోలాట భజన కళాకారులను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల అత్యంత ప్రాధాన్యత ప్రాచీన కళలు కనుమరుగైపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కళలను బతికించడానికి ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. సమాజానికి ఎంతో ఆనందాన్ని కలిగింపజేసే భక్తిరస కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు మంజూరు చేయాలన్నారు. ప్రతి కళాకారునికి మూడు సెంట్లు స్థలంతో పాటు ఇంటి నిర్మాణం చేపట్టాలన్నారు. టీటీడీ లాంటి ధార్మిక సంస్థలలో దేవుని ఉత్సవాలలో గ్రామీణ భక్తిరస కలలైనా భజన కోలాట బృందాలకు ప్రదర్శనలు ఇవ్వడానికి అనుమతి ఇవ్వాలని ఆయన కోరారు. కళా ఉత్సవాల కన్వీనర్ జనమాల గురవయ్య మాట్లాడుతూ సమాజం అత్యంత నాగరికతగా పెరగడానికి కళలు సంప్రదాయాలు ఎంతో తోడ్పాటు అందించాలన్నారు. ఇలాంటి గ్రామీణ కళాకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈనెల 31వ తేదీన శ్రీకాళహస్తి పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్లో జరిగే ప్రజా కళా ఉత్సవాలకు కళాకారులు పెద్ద సంఖ్యలో హాజరై కళా ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జింక నాగరాజు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి మించల శివకుమార్, ధనంజయులు, భజన గురువులు ఎం.గంగాధరం, ఎం.కృష్ణయ్య, కె. పెంచలయ్య, కె.గురవయ్య, అమరావతి, బుజ్జమ్మ, ధర్మవేణి తదితరులు పాల్గొన్నారు.

వైద్య శాఖలో కార్మికుల సమస్యలను పరిష్కరించండి: ఏఐటియుసి

పద్మావతి గెస్ట్ హౌస్ లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ని కలిసి వినతిపత్రం సమర్పించిన ఏఐటియుసి నాయకులు

సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్న మంత్రి

విశాలాంధ్ర-తిరుపతి: రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రిని తిరుపతి పద్మావతి గెస్ట్ హౌస్ నందు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, నగర ప్రధాన కార్యదర్శి ఎన్‌డి రవి మరియు ప్రతినిధి బృందం వెళ్లి కలిసి వినతి పత్రం ఇచ్చి సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి రుయా హాస్పిటల్ నందు మరియు మెడికల్ కాలేజ్ నందు ప్రసూతి హాస్పిటల్ నందు పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని వారి సమస్యలను సానుకూలంగా స్పందించి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాలి అని వారు కోరారు. అన్ని హాస్పిటల్స్‌లో ఫెసిలిటీ మేనేజ్మెంట్ కాంట్రాక్ట్ తీసుకొని నిర్వహిస్తున్నారు. అయితే తిరుపతి రుయా హాస్పిటల్‌లో 226 మంది పనిచేయవలసిన చోట 90 మందిని పెట్టుకొని పని చేయించుకుంటూ 226 మంది జీతాలను కాంట్రాక్టర్ కాజేస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే తాను అధికారులు అందరికీ లంచాలు ఇస్తున్నాను అని బహిరంగంగానే చెబుతున్నాడు. అధికారులను అడిగితే కనీసం స్పందన లేదు అంటే దీనినిబట్టి చూస్తుంటే అధికారులు నిజంగా కాంట్రాక్టర్ వద్ద నుంచి లంచాలు తీసుకుంటున్నారు అనే విషయం అర్థం అవుతున్నది. కార్మికుల వద్ద నుండి ఈఎస్ఐ పీఎఫ్ కట్ చేస్తున్న వారి వారి ఖాతాలలో జమ చేయడం లేదు. వీటి కోసం అనేకసార్లు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాము అధికారులకు అర్జీలు సమర్పించాము అధికారులు కూడా కాంట్రాక్టర్ను పిలిపించి అనేక దఫాలుగా చర్చలు జరిపిన.. అధికారులు ఆదేశించిన అమలు మాత్రం జరగటం లేదు అధికారులు గట్టిగా అడగటం లేదు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేంద్ర నరసింహులు తదితరులు పాల్గొన్నారు

టీటీడీ పరిపాలనా భవనంలో

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర- తిరుపతి : ఆగస్టు 15న నిర్వహించే 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు టీటీడీ సిద్ధమయింది. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం ప్రాంగణంలో గల పరేడ్ మైదానంలో వేదికను అందంగా ముస్తాబు చేశారు. గురువారం ఉదయం 8.30 గంటలకు ఈ వేడుకలు ప్రారంభమవుతాయి. జెండా వందనం అనంతరం టీటీడీ ఈవో జె.శ్యామలరావు ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఆ తరువాత విధుల్లో ఉత్తమ సేవలు అందించిన వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులకు ఐదు గ్రాముల వెండి డాలర్, ప్రశంసాపత్రాలు అందజేస్తారు. చివరగా టీటీడీ విద్యాసంస్థల విద్యార్థులు, ఉద్యోగుల పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తారు.

అన్ని దానాలలో విద్యా దానం మిన్న

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: అన్ని దానాల్లో విద్యాదానం ఎంతో గొప్ప విషయమని తెలుగుదేశం నాయకుడు చిన్నబాబు తెలిపారు. తిరుపతి కార్పొరేషన్ పరిధిలోని 32వ డివిజన్లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ కార్యక్రమం అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఏదో ఒక దానం ఇచ్చే విధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి మాట్లాడుతూ దాతలు నిరుపేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో దాతలు ముందుకు రావడం సంతోషదాయమన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యార్థులకు విద్య బోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మధుబాల, ధనుంజయ నాయుడు, పురుషోత్తం హరి, ఉపాధ్యాయులు జ్యోతి, జాన్, సుమలత, అప్పన్న, సుజాత పాల్గొన్నారు.

కళాసృష్టి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

విశాలాంధ్ర-(శ్రీకాళహస్తి: భారత ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు కళాసృష్టి స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం శ్రీకాళహస్తి పట్టణంలోని కొత్తపేటలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను పలువురు వివరించారు. ఈ కార్యక్రమంలో శుభోదయ కలంకారీ మ్యాక్ సొసైటీ అధ్యక్షురాలు జి.మునిలక్ష్మి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గుమ్మడిపూడి దశరథాచారి, పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంటు కార్యదర్శి రాజేష్, కళాకారులు పి.చెంగలరాయులు, టి.దొరస్వామి, చంద్ర, మునిరాజా, కే.మహేశ్వరి, జి.గీత, కే.కుమారి, ఏ.మాధవి, కరుపాయి, రాణెమ్మ, భాను, ఆనంద్, మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి గుంట కలుషితంపై ప్రత్యక్ష పోరాటం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: ప్రభుత్వ ఆసుపత్రులైన రుయా, మెటర్నటీ, సిమ్స్, బర్డ్ హాస్పిటల్స్‌కు సంబంధించిన డ్రైనేజీ సక్రమంగా లేవని నగర కార్పొరేషన్ కార్పొరేటర్లు నరసింహ, శివనాష్ రెడ్డి, అనిల్, నరేంద్ర, సుబ్రహ్మణ్యం, కృష్ణ ఆరోపించారు. ఆస్పత్రి వ్యర్థాల నుంచి వచ్చే డ్రైనేజీ వ్యర్థాలు భూ గర్భం ద్వారా సమీపంలోని మంచినీటి గుంటలో కలిసి తాగునీరు కలుషితమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆస్పత్రుల పరిసర ప్రాంతాల్లో జీవించే ఎన్నో వార్డుల ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని వారు ఆరోపించారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో బుధవారం వారు మీడియాతో మాట్లాడుతూ గత ఎనిమిది నెలలుగా తాము ఈ సమస్యతో పలు మార్లు ఫిర్యాదులు చేసినా ఫలితం లేదన్నారు. ఎన్నో ఏళ్లుగా మంచినీరు గుంట తిరుపతి ప్రజల దాహార్తి తీరుస్తోందన్నారు. భూగర్భ జలాలు అడుగంటడంతో ఈ డ్రైనేజీ నీరు బోర్ల ద్వారా మంచినీటి గుంట ద్వారా కలుషితమై ఈ చుట్టుపక్కల నివసించే 60 వేల మంది వరకు మృత్యు కౌగిలికి చేరువవుతున్నారని కార్పొరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. మంచి గుంట నీటిని చెన్నైలోని ల్యాబ్‌లో పరీక్షలు చేయించగా ప్రమాదకరమైన బ్యాక్టీరియాలు ఉన్నాయని రిజల్ట్ వచ్చిందని అందుకు సంబంధించిన సాక్ష్యాలు ఉన్నాయని మీడియాకు చూపించి స్పష్టం చేశారు. ఎన్నోసార్లు తాగునీటి కలుషితంపై ఫిర్యాదులు చేసినా న్యాయం జరగలేదన్నారు. చివరికి మీడియా ముందుకు వచ్చామని తరువాత హ్యూమన్ రైట్స్, విజిలెన్స్ వారితో సంప్రదించి కేసులు పెడతామన్నారు. చివరికి న్యాయం జరగకపోతే ప్రత్యక్ష పోరాటాలకు సైతం సిద్ధపడతామన్నారు.

పిళ్ళారి సేవలు చిరస్మరణీయం

-ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పిళ్ళారి ఫౌండేషన్ అధినేత, సమాజ సేవక ఐదు పిళ్ళారి దుర్గాప్రసాద్ సేవలు చిరస్మరణీయమని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కొనియాడారు. ఆయన ఆదర్శాలను కొనసాగిస్తూ సామాజిక సేవలు చేస్తున్న కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. స్థానిక సరస్వతి భాయ్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పిళ్ళారి దుర్గాప్రసాద్ జ్ఞాపకార్థంగా నిర్మించిన కళావేదికను బుధవారం ఎమ్మెల్యే బొజ్జల ప్రారంభించారు. ఈ సందర్భంగా పిళ్ళారి ఫౌండేషన్ అధినేత దుర్గాప్రసాద్ చేసిన సేవ లను ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఆయన్ను ఆదర్శంగా తీసుకొని ఆయన కుమార్తె అమరావతి విద్యార్థులకు ఉపయోగపడేలా కళావేదికను నిర్మించడం గొప్ప విషయమని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

రేపు సామూహిక వరలక్ష్మీ వ్రతం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా ఉన్న బ్రహ్మ గుడి ఆవరణలో ఈ నెల 16వ తేదీ శుక్రవారం ఉదయం 7గంటల నుంచి సామూహి వరలక్ష్మీ వ్రతం నిర్వహించనున్నట్లు కార్య నిర్వహణాధికారి ఎన్ వీఎస్ఎన్ మూర్తి తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భక్తులు, ముత్తైదువులు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు కనీస వసతులు కల్పించండి:ఏఐవైఎఫ్

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరిటౌన్ లోని విశ్వదయ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ నందు విద్యార్థుల సమస్యల ఫిర్యాదుల మేరకు అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ మరియు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి యువజన సంఘాలు సంయుక్తంగా కలిసి విస్వోదయ జూనియర్ కాలేజ్‌లోని సమస్యలైనా తాగడానికి నీరు తరగతి గదులు మరియు ఫ్యాన్లు కనీస వసతులు లేక విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. వీటి పైన ఇంతకుముందు విద్యార్థి సంఘాలు వైస్ ప్రిన్సిపల్ ఫిర్యాదులిచ్చిన పట్టించుకోలేదు. విషయం తెలుసుకున్న విద్యార్థి యువజన సంఘ నాయకులు, ఈ అధ్యాపకులు కాలేజీలో ఉండే విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయకుండా పరోక్షంగా కార్పొరేట్ విధానాలకి కార్పొరేట్ కాలేజీలకి మద్దతు తెలుపుతున్నారని ఆగ్రహంవ్యక్తం చేశారు. వీటిపై విద్యార్థి యువజన సంఘం నాయకులు రాతపూర్వకంగా జిల్లా కలెక్టర్ ఎమ్మార్వో కార్యాలయం ద్వారా ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏఐవైఎఫ్ వెంకటగిరి కార్యదర్శి జై కృష్ణ ,సభ్యులు అజయ్ కుమార్ మరియు ఏఐఎస్ఎఫ్ సభ్యులు యువరాజ్ పెంచలయ్య ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హరహర తీర్థం ఆలయానికి కుంభాభిషేకం జరపండి:అంజూరు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: హరహర తీర్థంలో వెలిసిన పరమేశ్వరుని ఆలయానికి మహా కుంభాభిషేకం వెంటనే నిర్వహించాలని శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఆలయం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరహర తీర్థంలో గత ధర్మకర్తల మండలి సమావేశంలో ఆలయానికి రూ.43 లక్షల నిధులు మంజూరు చేసి శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని జీర్ణోదరణ పనులు చేపట్టామన్నారు. ప్రస్తుతం ఆలయ నిర్మాణం పూర్తి చేసుకొని మహా కుంభాభిషేకం నిర్వహణ కోసం ఎదురుచూస్తోందన్నారు. శ్రీకాళహస్తి దేవస్థానం అనుబంధ ఆలయాలైన అర్ధనారీశ్వర స్వామి ఆలయం, ఏడు గంగమ్మ గుడి, హరహర తీర్థం, పట్టణ నడిబొడ్డున వేసిన శ్రీ ప్రసన్న వరదరాజు స్వామి ఆలయం పునర్నిర్మాణ పనులను వేగవంతంగా చేయించి, వీటికి మహా కుంభాభిషేకాలు నిర్వహించే మహాభాగ్యాన్ని పరమేశ్వరుడు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి అవకాశం కల్పించాలన్నారు. ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ అనుబంధాలయాలకు మహా కుంభాభిషేకాలు జరిపించేలా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపాలన్నారు.

భారీ వాహనాలను పట్టణంలోకి అనుమతించవద్దు:సిపిఐ

విశాలాంధ్ర - గూడూరు : భారీ వాహనాలను గూడూరు పట్టణంలోకి అనుమతించ వద్దు అని గూడూరు సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గూడూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ నాయకులు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ మాట్లాడుతూ మెటల్ టిప్పర్ అధిక వేగంతో గూడూరు పట్టణంలోని కోర్టు సెంటర్ కూడలి వద్ద ఉన్న సెంట్రల్ లైటింగ్ పోల్‌ను ఢీ కొనడంతో పోల్ నేలకు ఒరిగిందన్నారు. నిత్యం జన సమూహం కల్గిన ప్రాంతం అని పేర్కొన్నారు. వేకువ జామున కావడంతో ఎవ్వరికీ ఎటువంటి ప్రమాదాలు జరగలేదన్నారు. అధికారుల నిర్లక్ష్యం వలనే అధిక లోడు కల్గిన వాహనాలు పట్టణంలోని వస్తున్నాయి అని తెలిపారు. గూడూరు పట్టణంలోకి భారీ వాహనాలను రాకుండా చూడాలని అధికారులకు విన్నవించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి నియోజక వర్గ కార్యదర్శి నారాయణ, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

పిఏసిఎస్ సంఘ సభ్యులు కేవైసీ చేసుకోకుంటే

ఓటర్లుగా నమోదు కారు: సీఈఓ

విశాలాంధ్ర -పిచ్చాటూరు : పిచ్చాటూరు ప్రాథమిక సహకార సంఘం సొసైటీ (పిఎసిఎస్) సంఘంలో సభ్యులుగా ఉన్నవారు రైతుల సహకార సంఘ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి కేవైసీ చేసుకోవాలని సీఈఓ దొరస్వామి, సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ హేమంత్ తెలిపారు. మంగళవారం స్థానిక పిఎసిఎస్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ సహకార సంఘంలో సభ్యత్వం ఓటు హక్కు కలిగిన రైతులు వారి ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలను ఈనెల 25వ తేదీలోగా సంఘ కార్యాలయానికి చేర్చి కేవైసీ చేసుకోవాలని తెలిపారు. కేవైసీ చేసుకున్న వారికి మాత్రమే సహకార సంఘం ఎన్నికల్లో ఓటు హక్కు ఉంటుందని తెలిపారు.

మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించి అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలి: ఏఐటియుసి

విశాలాంధ్ర - తిరుపతి : విద్యుత్ సంస్థలో గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించి నెలవారి వేతనాలు ఇవ్వాలని ఎన్నో దపాలుగా కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ విద్యుత్ యాజమాన్యం కాంట్రాక్టర్లు మీటర్ రీడర్ల శ్రమను దోచుకోవడానికి పరోక్షంగా సహకరిస్తున్నారని ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఉదయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ విద్యుత్ మీటర్ రీడర్ల అసోసియేషన్ నాయకులు వర్మలు మాట్లాడుతూ విద్యుత్ మీటర్ రీడర్లు సమస్యలు పరిష్కరించాలని గతంలో చాలా సార్లు అధికారులకు వినతి పత్రాలు సమర్పించిన హామీలు ఇచ్చారు తప్ప వాటిని అమలుపరిచేందుకు చిత్తశుద్ధితో పనిచేయలేదన్నారు. గతంలో ఒక్క మీటర్ కు 3 రూపాయల 80 పైసలు ఇస్తుంటే దానిని కాస్త మూడు రూపాయల 60 పైసలకు తగ్గించాలని. కనీసం 8 రూపాయలు చేస్తే తప్ప విద్యుత్ మీటర్ రీడర్లు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీవనం సాగించాలంటే కనీసం 8 రూపాయలు ఇవ్వాలని తాత్కాలిక ఉపశమనంగా 20.02.2024 తేదీన ఆంధ్ర ప్రదేశ్ ఇంధన శాఖ కార్యదర్శి మీటర్ రీడర్లకు ఎస్క్రో అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని సిఎండికి జారీ చేసిన నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలియజేశారు. అదే విధంగా గత ఐదు సంవత్సరాల క్రితం పీస్ రేటు ఒక సర్వీసుకు రూ.3.80పై. ఉండేది. కానీ మాకు వేతనం పెంచకపోగా రూ.3.60పై కి తగ్గించారు. కొత్తగా మీరిచ్చిన టెండర్లలో కూడా అదే పీస్ రేటును ఇచ్చారు. మీటరు రీడర్ల సమస్యలు పరిష్కారం చేయడంలో సంస్థ యాజమాన్యం చొరవ తీసుకుని, పారిశ్రామిక శాంతియుత వాతావరణానికి భంగం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. పై సమస్యల పరిష్కారం కోరుకు 20వ తేదిన కంపెనీ పరిధిలోని మీటర్ రీడర్లందరితో ప్రధాన కార్యాలయం ముందు మహాధర్నా కార్యక్రమం చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్ రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు. సమస్యల పరిష్కారం కోసం కార్మిక వర్గం కదలాలని ఏఐటీయూసీ ఎర్రజెండా నీడలు పోరాటాలకు రూపకల్పన చేయడం జరుగుతుందని వారు అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో గంగులప్పా, ముని రెడ్డి, వాసుదేవ రెడ్డి, ఢిల్లీ బాబు, ముని రాజా, ముత్తు, చందు, తదితర నాయకులు పాల్గొన్నారు.

గుంతలమయంగా కాసరం రోడ్డు

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తి-కాసరం రోడ్డు గుంతలమయంగా మారింది. ఈ మార్గంలో ప్రయాణించాలంటే ప్రాణాల మీదకు వస్తోంది. ముఖ్యంగా దొమ్మరపాళెం-కాసరం మధ్య నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో నాసిరకంగా మరమ్మతులు చేయడంతో నెల రోజులు కూడా కాకుండానే ఈ రోడ్డు గుంతలమయంగా మారింది. దొమ్మరపాళెం, గుండేలిగుంట, విరూపాక్షపురం, కొత్తకండ్రిగ, చోడవరం, చేమూరు, చియ్యవరం, రాంబట్లపల్లె, గొట్టిపూడి, కాసరం, పిల్లమేడు గ్రామాలు ఈ మార్గంలో ఉన్నాయి. శ్రీకాళహస్తి- కాసరం మార్గంలో నిత్యం వందలాది మంది ప్రయాణిస్తుంటారు. ఈ మార్గంలో అడుగుడుగునా గుంతలు ఉండటంతో వాహన చోదకులకు ప్రయాణం నరకంగా మారుతోంది. ప్రభుత్వం ఇకనైనా స్పందించి కాసరం-దొమ్మరపాళెం మధ్య రోడ్డుకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

డిప్లమా కోర్సులకు దరఖాస్తుల ఆఖరి తేదీ పొడిగింపు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: ఎస్వీ వైద్య కళాశాలలో రెండు సంవత్సరముల కాలవ్యవధి పారామెడికల్ కోర్సులకు దరఖాస్తుల ఆఖరి 19వ తేదీ వరకు పొడిగించినట్లు ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖరన్ ఒక ప్రకటనలో తెలిపారు. పారామెడికల్‌లో అడ్మిషన్ల కొరకు ఆసక్తి కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని, ఇంటర్మీడియట్ బైపీసీ, ఎంపీసీ ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులని చెప్పారు. తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాలోని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. www.appmb.co.in దరఖాస్తును డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. 19వ తేదీ సాయంత్రం ఐదు గంటల్లోపు, రూ.100 చెల్లించి, ఎస్వీ వైద్య కళాశాల పారామెడికల్ సెక్షన్లో నమోదు చేసుకోవాలనిసూచించారు.వివరాలకు 9440879943 సంప్రదించాలన్నారు

బాలికల చదువు దేశాభివృద్ధికి మలుపు



విశాలాంధ్ర-తొట్టంబేడు: బాలికల చదువు దేశాభివృద్ధికి మలుపు అని ఐసీడీఎస్ సూపర్ వైజర్ కె.రాజేశ్వరి అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంకల్ప్ హీ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం తొట్టంబేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బేటి బచావో-బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బాలికలకు చదువు ఎంతో ముఖ్య మన్నారు. అలాగే బాల్య వివాహాల వలన జరిగే నష్టం గురించి విద్యార్థులకు వివరించారు. బాల్య వివాహాలు ఎక్కడా జరగకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. సంబంధం శెట్టి, ఉపాధ్యాయులు ఎమ్. శ్రీధర్, ఎస్. సుగుమ్మ, కె.రమణయ్య, కె. సిద్దయ్య, పి. వేణుగోపాల్, ఎ. ఆశాలత, మురళీ రెడ్డి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు .

ది స్కూల్‌లో సామూహిక హనుమాన్ చాలీసా

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తి పట్టణంలోని ది స్కూల్‌లో బుధవారం షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానం వారి కార్తికేయ పీఠం ట్రస్ట్ వ్యవస్థాపకులు పూని మహేశ్ శర్మ ఆధ్వర్యంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి చాగణం శైలజ, తిరుపతిజిల్లా ప్రధానకార్యదర్శి ప్రజ్ఞశ్రీ హాజరయ్యారు. విద్యార్థుల చేత హనుమాన్ చాలీసా పారాయణం చేయించారు. ఈ కార్యక్రమంలో కార్తికేయ పీఠం ట్రస్ట్ వ్యవస్థాపకులు మహేష్ శర్మ, నిరంజన్, మోహన్ సాయి, ట్రస్ట్ సభ్యులు, ది స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేడుకగా శ్రీకృష్ణసమేత నవదంపతుల ఊరేగింపు

విశాలాంధ్ర -పిచ్చాటూరు : పిచ్చాటూరులో జరుగుతున్న ధర్మరాజు తిరుణాళ్లలో భాగంగా ద్రౌపతి, అర్జునుల కళ్యాణం కమనీయంగా సాగింది.అశేష భక్త కోటి నడుమ, వేద పండితుల మంత్రోత్సరణలు, మంగళ వాయిద్యాలు, బ్యాండు మేళాలు నడుమ కళ్యాణం వైభవంగా జరిగింది. స్వామి, అమ్మవార్ల వివాహాన్ని తిలకించిన అశేష భక్తజనానికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం శ్రీ కృష్ణుడు, అర్జున స్వామి, ద్రౌపతిల ఉత్సవమూర్తిలను ట్రాక్టర్ పై అధిష్టించి వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. ప్రజలు స్వామి, అమ్మవార్లకు కొబ్బరి కాయలు కొట్టి, కర్పూర నీరాజనాలు పలికారు. రాత్రంతా భక్తుల నుండి కర్పూర నీరాజనాలందుకున్న స్వామి, అమ్మవార్ల ఉదయం ఆలయానికి వేంచేశారు. ఏర్పాట్లను గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు పర్యవేక్షించారు.

నేటి నుంచి ప్లాస్టిక్ కవర్లు నిషేధం



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని గురువారం నుంచి పురపాలక సంఘం పరిధిలో ప్లాస్టిక్ కవర్ల వాడకంపై నిషేధం విధిస్తున్నట్లు కమిషనరు ముప్పాళ్ల రమేష్ బాబు తెలిపారు. వర్జిన్ లేదా రీసైకిల్ ప్లాస్టిక్ తో తయారు చేసిన క్యారీ బ్యాగులు 75 మైక్రాన్ల కంటే తక్కువ ఉంటే వాడకూడదన్నారు. ప్లాస్టిక్ తో కూడిన ఇయర్ బడ్స్, ప్లాస్టిక్ జెండాలు, మిఠాయి కర్రలు, బెలూన్ల కోసం ప్లాస్టిక్ కర్రలు, ఐస్ క్రీమ్ స్టిక్ మొదలైన వాటి తయారీ, దిగుమతి, నిల్వ, పంపిణీ, విక్రయం, ఉపయోగం పూర్తిగా నిషేధిస్తున్నట్లు రమేష్ బాబు తెలిపారు.పురప్రజలు ఇందుకు సహకరించాలని ఆయన అన్నారు

దేశభక్తి ఉట్టిపడేలా హర్ ఘర్ తిరంగా

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని దేశ భక్తి ఉట్టి పడేలా జిల్లా వ్యాప్తంగా చేపట్టాలని కాన్వాస్ ఏర్పాటు చేసి సంతకాలు, హర్ ఘర్ తిరంగా, జైహింద్ తదితర దేశ భక్తి అంశం రాయాలని, జెండాతో ఫోటో సెల్ఫి దిగి హర్ఘర్ తిరంగా వెబ్సైట్ నందు అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు అన్ని మండలాల రెవెన్యూ డివిజన్ల అధికారులు, జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ జేసీ శుభం బన్సల్ తో కలిసి సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ ఆగస్టు 15న పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు జరుపుకోనున్న 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పెద్ద ఎత్తున జాతీయతా భావం దేశ భక్తి ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అలాగే తిరంగా యాత్ర కూడా ప్రజా ప్రతినిధులతో కలిసి ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా సోషల్ మీడియా వాట్సప్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్లలో జిల్లా వ్యాప్తంగా జరుపుకున్న తిరంగా కార్యక్రమం ఫోటోలను అప్లోడ్ చేయాలని, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా లో కూడా సంబంధిత ఫోటోలను షేర్ చేసి పబ్లిసిటీ చేయాలని తెలిపారు. హర్ ఘర్ తిరంగా యాత్రను మండల స్థాయిలో, మునిసిపాలిటి స్థాయిలో చేపట్టాలని, స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రాణాలు పోగొట్టుకున్న వారికి నివాళులు అర్పించాలని తెలిపారు. తిరంగా కాన్వాస్ ను మన జాతీయ జెండా సైజ్ లో కానీ నిర్దేశించిన సైజ్ లో కానీ పెద్ద కాన్వాస్ చేపట్టి, దాని పై సంతకాలు సేకరించడం, లేదంటే జైహింద్ అని రాయడం, హర్ ఘర్ తిరంగా అనే స్లోగన్స్ రాయటం చేయాలని తిరుపతిలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ముఖ్యంగా పలు చోట్ల చేయాలని అన్నారు. కాలేజీలలో, ఐఐటి, ఐసర్, స్విమ్స్, ఎస్వీఎంసీ, శ్రీ వేంకటేశ్వర మెడికల్ కాలేజీ, సంస్కృత విద్యాపీటం, యూనివర్సి టీల్లో, ఇంజినీరింగ్ కాలేజీలలో, డిగ్రీ కాలేజీలలో, రైల్వే స్టేషన్స్ కానీ బస్టాండ్లలో, టీటీడీ భవన సము దాయాల వద్ద తిరంగా కాన్వాస్ ఏర్పాటు చేసుకోవాలని, దీన్ని కూడా సోషల్ మీడియా ద్వారా పబ్లిసిటీ చేయాలని తెలిపారు. పోలీస్, ట్రాన్స్ పోర్ట్ శాఖ వారి ఆధ్వర్యంలో తిరంగా బైక్, సైకిల్ ర్యాలీలు కూడా నిర్వహించాలని తెలిపారు. సచివాలయం సిబ్బంది, ఎంపీడీఓలు, డిజిటల్ అసిస్టెంట్లు, అందరూ హర్ ఘర్ తిరంగా క్యాంపెయిన్కు సంబంధించిన ఫోటో లు అప్లోడ్ చేయాలని, అన్నీ వాట్స్ అప్ డి.పి, స్టేటస్ లలో కూడా దేశ భక్తి ని చాటే ఫోటోలను అప్లోడ్ చేయాలని సూచించారు. విధంగా జిల్లా మత్స్య శాఖ అధికారులు జాలర్లు బోటింగ్ కి వెళ్లేముందు బోట్ల పై జెండా ఏర్పాటు చేసుకొని వెళ్ళేలా వారికి సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. స్వాతంత్ర దినోత్స వ కార్యక్రమంలో భాగంగా మూడు రోజులుగా చేసిన ప్రతి కార్యచరణను సోషల్ మీడియాలో అప్లోడ్ చేసి ప్రచారం చేయాలని,పై చేపట్టిన కార్యక్రమాలు అన్ని హర్ ఘర్ తిరంగా వెబ్సైట్ నందు అప్లోడ్ చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని వేడుకలని ఘనంగా నిర్వహించాలని తెలిపారు.

అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఎంవిఆర్ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర-గంగవరం: ఎస్వి యూని వర్సిటీ మొదటి సెమిస్టర్ ఫలితాలలో మండలంలోని ఎంవిఆర్ డిగ్రీ కళా శాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని కళాశాల కరస్పాండెంట్ ఎం.వి.ఆర్ రెడ్డి తెలిపారు. బిసిఏ గ్రూపు నందు ఎస్ యశ్వంత్ కుమార్ 9.75, లయ 9.55, హిమ విందు 9.50, బీకాం (సి ఎ) గ్రూప్ నందు పూజిత 9.60, నజీరా 9.50, ఎస్వెచ్ సుల్తానా 9.40, బి బి ఏ గ్రూపు నందు మౌనిక 9.0, హారతి 9.0, బీఎస్సీ గ్రూపు నందు మేనక 8. 50 జిపిఏ పాయింట్లు సాధించారని తెలిపారు అదే విధంగా కళాశాలలో 95 శాతం విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఫలితాలు సాధించిన విద్యార్థులను అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్ ఎంవిఆర్ రెడ్డి ప్రిన్సిపాల్ లక్ష్మి సుధా లు ప్రత్యేకంగా అభినందించారు.

ముగిసిన శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలంలోని గ్రామ పంచాయ తీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ తరగతులు నేటితో ముగిసాయి. ఈ శిక్షణా కార్యక్రమంలో చెత్త నుండి సంపద తయారీ విధానం, గ్రామ పంచాయతీల అభివృద్ధికై సమగ్ర ప్రణాళికలు, 2024 ఎ 25వ ఆర్థిక సంవత్సరానికి నిధుల వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా ఎంపీడీవో ప్రభాకర్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు సాగిన శిక్షణ కార్యక్రమం ద్వారా పెంచుకున్న అవగాహ నతో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పంచాయతీల అభివృద్ధికి పాటుపడాలన్నారు. జడ్పిటిసి పద్మజా రెడ్డి, ఈఓఆర్డి మాలతి సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాలలో శ్రీవాణి మరియు పద్మావతి కళాశాలల విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర-పలమనేరు: 2024 జనవరిలో జరిగిన డిగ్రీ ప్రథమ సంవత్సరం ఫస్ట్ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో యూనివర్సిటీ స్థాయిలో మా విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించారని కళా శాల ప్రిన్సిపాల్ కే కృష్ణమూర్తి రెడ్డి తెలిపారు. ఈ ఫలితాలలో కంప్యూటర్ సైన్స్ నందు 88 శాతం, కంప్యూటర్స్ నందు మౌనిక 95శాతం, రజియా సుల్తాన్ 93శాతం, అంజలి 93శాతం, గిరిజ 92శాతం, కార్తిక్ 88శాతం, హార్టికల్చర్ నందు స్టెఫీ 95శాతం, లయ 93శాతం, సాధించారని ఆయన తెలిపారు అదేవిధంగా ఈ ఫలితాలలో మొత్తం 72 డిస్టింక్షన్లు, 64 ప్రథమ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. అత్యధిక శాతం సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ సిపి శ్రీవాణి, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

మాదిగ బండ క్వారీ పూర్తి హక్కులు నాకే ఉన్నాయి



విశాలాంధ్ర-పలమనేరు: పలమనేర్ మండలం కోల మాసనపల్లి పంచాయతీ సమీపంలోని మాదిగ బండ క్వారీ అంశంపై జనార్ధన్ నాయుడు మీడియా సమావేశంలో వివరణ ఇచ్చారు. క్వారీ యజమాని నేననని దానిపై సర్వహక్కులు నాకే ఉన్నాయని వివరించారు. మాజీ ఎమ్మెల్యే వెంకట్ గౌడ మరియు వైకాపా నాయకులు గత ప్రభుత్వంలో తప్పుడు పత్రాలను సృష్టించుకుని దౌర్జన్యంగా క్వారిని లాక్కుని కోట్లు గడించారన్నారు. అదేవిధంగా పలమనేరు మండలానికి చెందిన టిడిపి నాయకులు రామ్మూర్తి నాయుడు సైతం గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలను గురించి తెలియజేశారు. ఈ మీడియా సమావేశంలోమండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఆక్స్ఫర్డ్ డిగ్రీ కళాశాల విద్యార్థుల ర్యాంకుల ప్రభంజనం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఎస్వీయూనివర్సిటీ బుధవారం విడుదల చేసిన డిగ్రీ 1వ సెమిస్టరు ఫలితాలలో ఆక్స్ఫర్డ్ డిగ్రీ కళాశాల విద్యార్థులు పట్టణ, యూనివర్సిటీ స్థాయిలలో అన్ని గ్రూపులలో అగ్ర స్థానాలను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సి.మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ బి.ఎస్సీ (ఆనర్స్) గ్రూపులో జి తేజస్విని(8.51), హారిక (8.10), సుచిత్ర(7.55), బి.ఎస్సీ (బయోటెక్నాలజీ – ఆనర్స్) గ్రూపులో కే పావని (8.05), పీ లావణ్య(7.25), కే లిఖిత(7.20) పాయింట్లతో యూనివర్సిటీ స్థాయిలో వరుసగా ప్రథమ ద్వితీయ, తృతీయస్థానాన్ని కైవసం చేసుకున్నారన్నారు. అలాగే బి.కామ్ (ఆనర్స్) గ్రూపునందు ఏ శివ కేశవులు (8.6) యస్ కళ్యాణి(8.6), ఈ రాజేశ్వరి(8.55), పీ రమ్య(8.3), యన్ పద్మ ప్రియా(8.3), కే బాలాజీ(8.3), జె సింధు ప్రియా(8.3) పాయింట్లతో పట్టణ, యూనివర్సిటీ స్థాయిలో వరుసగా ప్రథమ ద్వితీయ, తృతీయ స్థానాన్ని కైవసం చేసుకొని ప్రభంజనం సృష్టించారన్నారు. కళాశాల కరస్పాండెంట్ సి మధుసూధన్ రెడ్డితోపాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.

హిమజ విద్యాసంస్థల్లో హర్ గర్ తిరంగా జాతీయ జెండాతో ర్యాలీ

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: నగిరి నియోజకవర్గం స్థానిక పుత్తూరు మండలంలో గల హిమజా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు హర్ గర్ తిరంగా అనే నినాదంతో ఆజాదికా అమృత మహోత్సవం లో భాగంగా గౌరవనీయులు మాన్యులు మన ప్రియతమ భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఇంట్లో త్రివర్ణ పతాకం ఆగస్టు 15న ఎగరాలని మన భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం అని చాటి చెప్పాలని భారత దేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచం నలుమూలల వ్యాప్తి చెందేట్లు ప్రతి పౌరుడు దేశభక్తిని చాటాలని ఈరాలిని నిర్వహించినట్లు ఆ పాఠశాల చైర్మన్ సురేంద్ర రాజు వివరించారు కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ యం.నిషీధ రాజు మాట్లాడుతూ ఆగస్టు 15న ప్రతి ఇంట్లో త్రివర్ణ పతాకం ఎగరవేసి భారతీయుల దేశభక్తిని ఔన్నత్యాన్ని చాటి చెప్పాలని దేశ స్వాతంత్రం కోసం ప్రాణం త్యాగం చేసిన అమరవీరుల త్యాగాన్ని దృష్టిలో ఉంచుకొని భారతదేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడానికి భారత ప్రధానికి మన మందరం సహకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ధ్రువీ హిమజా మరియు రేష్మ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు.

విశ్రాంత సైనికులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-పాకాల: భారత దేశ 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రివిధ సైనిక దళాలలో సేవలందించి పదవి విరమణ పొందిన విశ్రాంత సైనికులను స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా పాకాల మండలానికి చెందిన విశ్రాంత సైనికులు రామచంద్ర, బాల శేఖర్ రెడ్డి, రామ్మూర్తి, కన్నయ్య నాయుడు, అమర్నాథరెడ్డి, దొరస్వామి, మనోహర్ రెడ్డిలను ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మజా రెడ్డి, ఎంపీడీవో ప్రభాకర్, ఈఓఆర్డి మాలతి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నూతన కోర్టు భవనం ప్రారంభం

విశాలాంధ్ర-పాకాల: పాకాల పట్టణంలోని మణిపిరెడ్డి పల్లి రైల్వే గేట్ సమీపంలో నూతనంగా నిర్మించిన కోర్టు భవనాన్ని హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీర సింగ్ ఠాగూర్ బుధ వారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న చిత్తూరు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి రఘునందన రావుమాట్లాడుతూ పాకాల పట్టణంలో కోర్టు ఏర్పాటు చేసి 37 సంవత్స రాలు అయినప్పటికీ ఇప్పటివరకు పాకాల కోర్టును అద్దె భవనంలో నిర్వహించారన్నారు. కక్షిదారుల సౌకర్యార్థం సుమారు రూ.3 కోట్ల వ్యయంతో నూతన కోర్టును నిర్మిం చినట్లు పేర్కొన్నారు. అత్యాధునిక సౌకర్యా లతో మంచి వాతావరణంలో కోర్టు నూతన భవనం నిర్మాణం జరగ డం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి భీమారావు, పాకాల ఇన్చార్జి సివిల్ జడ్జి షేక్ బాబాజాన్, చిత్తూరు మూడవ అదనపు సివిల్ జడ్జి శ్రీనివాస్, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరా యుడు, అడిషనల్ ఎస్పీ వెంకటరావు, న్యాయవాదులు మధుసూదన్ రెడ్డి, చిన్న రెడ్డప్పనాయుడు, డి.సుబ్రహ్మ ణ్యం రెడ్డి, గురుస్వామి నాయుడు, రామ్ నారాయణరెడ్డి, ఎస్ఎస్ఎం సలీం, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉన్నత చదువు దేశానికి వెలుగు

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: విద్యార్థుల ఉన్నత చదువులు దేశానికి వెలుగు అని తిరుపతి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి కె.బాలాజీ అన్నారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పండిట్ జవహర్లాల్ నెహ్రూ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ లో బుధవారం ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు మునిశేఖర్ అధ్యక్షతన తిరుపతి మున్సి పల్ కార్పొరేషన్‌లోని తొమ్మిది ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకు లు సాధించిన 27 మంది విద్యార్థులకు మెమెంటోలు, మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. ముఖ్య అతిథులుగా ఎంఇఒ తిరుపతి అర్బన్ భాస్కర్ నాయక్, ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ తహా సున్నిసా బేగం, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ విస్డం క్లబ్ మెంబర్ చంద్రకళా రెడ్డి, విలాసిటీ నీట్ ఐఐటి అకాడమీ డైరెక్టర్ వీరశేఖర్, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ విస్డం క్లబ్ మెంబర్ రాజ్ కుమార్ హాజరయ్యారు.

కలకత్తా ఘటనను నిరసిస్తూ ఎస్వీఎంసీ జూడాల డిమాండ్

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: కలకత్తా లో మహిళా డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, హత్య తిరిగి పునరావృతం కాకుండా మహిళా డాక్టర్లకు సెక్యూరిటీ కల్పించాలని శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజ్ జూనియర్ డాక్టర్లు డిమాండ్ చేశారు. బుధవారం మెడికల్ కాలేజ్ నుంచి మహతి మీదుగా బాలాజీ కాలనీ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కలకత్తాలో దుర్మార్గుడి కామానికి బలైన వైద్యురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక రుయా, స్విమ్స్, మెటర్నటీ హాస్పిటల్స్‌లకు కేంద్రంగా ఉన్న ఎస్వీఎంసీ నుంచి తాము 24 గంటలు అత్యవసర విభాగం, వార్డులకు డ్యూటీల నిమిత్తం వెళ్లి వస్తుంటామని అక్కడ అఘాయిత్యాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి నేపథ్యంలోనే కలకత్తాలో మహిళా డాక్టర్ హత్యకు గురైందన్నారు. ఇలాంటివి మరోసారి పునరావృతం కాకుండా ఆయా ఆస్పత్రులకు వెళ్లేదారిలో భద్రత ఏర్పాటు చేయాలని జూడాలు డిమాండ్ చేశారు.

17న శెట్టిపల్లి చేపల చెరువు వేలం: కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర-తిరుపతి : నగరపాలక సంస్థ పరిధిలోని శెట్టిపల్లి చేపల చెరువుకు ఈ నెల 17వ తేదీ శనివారం వేలం నిర్వహించనున్నట్లు కమిషనర్ ఎన్.మౌర్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని శెట్టిపల్లి చేపల చెరువు, మరియు చక్రాల బండ గుంటకు 17వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం వేయనున్నమని తెలిపారు. బహిరంగ వేలం నందు పాల్గొన్నువారు ఆధార్ కార్డు, పాన్ కార్డు, జీఎస్టి రిజిస్ట్రేషన్ పత్రములు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోల తో పాటు, పది లక్షల రూపాయలకు సాల్వెన్సీ సర్టిఫికెట్ లేదా బ్యాంకు గ్యారంటీ, పది లక్షల రూపాయలు డిపాజిట్ చెల్లించి బహిరంగ వేలం నందు పాల్గొనవచ్చునని తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొనే వారు 17వ తారీకు ఉదయం 10 గంటల లోపు నగరపాలక సంస్థ కార్యాలయము నందు ధ్రువీకరణ పత్రములు మరియు డిపాజిట్ మొత్తము చెల్లించవలసిందిగా కమిషనర్ ఎన్.మౌర్య ఆ ప్రకటనలో తెలిపారు.

ప్రతి ఒక్క పౌరుడు తమ ఇంటిపై జెండా ఎగురవేయాలి

విశాలాంధ్ర-చంద్రగిరి: భారతదేశంలోని ప్రతి ఒక్కపౌరుడు దేశభక్తి కలిగి తమ ఇంటిపై జెండా ఎగుర వేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట ముని అన్నారు. భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో బుధవారం చంద్రగిరిలో హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం చంద్రగిరి హైవే రోడ్డు నుండి రెడ్డి వీధి, మంగాపురం రోడ్డు, బ్రాహ్మణ వీధి, బజారు వీధి మీదుగా టవర్ క్లాక్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం దగ్గర ముగిసినది. ఈ కార్యక్రమంలో. రాష్ట్ర యువమోర్చా కార్యవర్గ సభ్యులు ఈశ్వర్ ప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె వెంకట ముని, రాష్ట్ర మాజీ కార్యదర్శులు గాలి పుష్పలత, సుబ్రమణ్య యాదవ్ అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్క కార్యకర్త ప్రతి ఒక్క పౌరుడు దేశభక్తి కలిగి ప్రతి ఇంటి పైన జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అందరూ భారత్ మాతాకీ జై వందేమాతరం నినాదంతో పట్టణంలో బైక్ ర్యాలీతో హోరెత్తించారు. అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు హరినాథ్ రెడ్డి, శ్రీధర్ బాబు, ఎస్. ముని రెడ్డి, తిలక్, దొరస్వామి, ప్రభాకర్ నాయుడు, జనార్ధన్ నాయుడు మునయ్య, ప్రతాపు వెంకట శివారెడ్డి, మల్లికార్జున, నరేష్ కుమార్ నాయుడు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

ప్రతి ఒక్కరి జీవనశైలిలో ధ్యానం నిత్య కృత్యం కావాలి

విశాలాంధ్ర-సత్యవేడు: ప్రతి ఒక్కరి జీవన శైలిలో ధ్యానం నిత్యకృత్యం కావాలని తిరుపతి జిల్లా సత్యవేడు బ్రహ్మకుమారిస్ ఈశ్వరియా విశ్వవిద్యాలయ నిర్వాహకులు బికే అరుణ అన్నారు. రక్షాబంధన్ లో భాగంగా బుధవారం స్థానిక మండల వనరుల కేంద్రం, వెలుగు తదితర ప్రభుత్వ కార్యాలయంలో పలువురు అధికారులకు, సిబ్బందికి ముందస్తుగా రాఖీ కట్టారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారి అరుణ మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో ధ్యానం చేయడం వల్ల చాలా సమస్యలు దూరం అవుతుందన్నారు. దీనివల్ల మానసిక ఒత్తిడి, ఆందోళన తగ్గడంతో పాటు ప్రశాంతత ఏర్పడుతుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ ధ్యానాన్ని చక్కటి జీవనశైలిగా మార్చుకోవాలన్నారు. తదనంతరం వెలుగు ఏపిఎం స్వర్ణలత, సిసి పయని, పలువురు డ్వాక్రా మహిళలకు బ్రహ్మకుమారి అరుణ రాఖీ కట్టారు. అంత మునుపు ఎంఈఓ రవి, సిబ్బందికి రాఖీ కట్టి ముందస్తు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

సామాజిక న్యాయ మహాశిల్పం శిలాఫలకాన్ని ధ్వంసం చేయడంపై

జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్‌కి ఫిర్యాదు

జాతీయ ఎస్సీ కమిషన్ జోక్యం చేసుకొని తక్షణమే విచారణ జరపాలి: తిరుపతి ఎంపీ గురుమూర్తి

విశాలాంధ్ర-తిరుపతి: జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాని తిరుపతి ఎంపీ గురుమూర్తితోపాటుగా రాష్ట్రానికి చెందిన పలువురు నాయకులు బుధవారం ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విజయవాడ స్వరాజ్ మైదాన్‌లోని అంబేద్కర్ స్మృతి వనం నిర్మించి, తన జీవితాంతం సమానత్వం, సాధికారత కోసం పోరాటం చేసిన రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని సామాజిక న్యాయానికి చిహ్నంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రపంచంలోనే ఎత్తైన ఈ విగ్రహం యొక్క ఫలకాన్ని ధ్వంసం చేయడం, ఈ సంఘటన చుట్టూ ఉన్న పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయని ఆయనకి తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుత పరిపాలన గాడి తప్పిందని శాంతిభద్రతలు క్షీణించాయని ముఖ్యంగా షెడ్యూల్ కులాల భద్రత ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరించడాన్ని ఈ సంఘటనతో తేటతెల్లమైనదని అన్నారు. ఇటువంటి సంఘటనలు కడు శోచనీయమని స్పష్టమైన ఆధారాలు ఉన్నా కూడా నేరస్థుల గుర్తింపులో ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడం అధికార తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వ మద్దతుతోనే ఈ దాడి జరిగిందని స్పష్టమవుతుందని ఆయనకి తెలియజేశారు. అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం, ముఖ్యంగా దాడి సమయంలో అనుమానాస్పదంగా లైట్లు ఆఫ్ చేయడం వంటి పరిస్థితులు ప్రభుత్వ ప్రమేయాన్ని బలంగా సూచిస్తున్నాయి అని అన్నారు. ఈ నేపథ్యంలో నిష్పాక్షికమైన విచారణ జరిగేందుకు, అంబేద్కర్ విగ్రహానికి భద్రత కల్పించడానికి కేంద్ర దర్యాప్తు సంస్థలకు దర్యాప్తును అప్పగించాలని కోరారు. జాతీయ ఎస్సీ కమిషన్ తక్షణమే జోక్యం చేసుకొని వ్యక్తిగతంగా సంఘటన ప్రదేశాన్ని సందర్శించి వేగవంతమైన దర్యాప్తు జరిపి షెడ్యూల్డ్ కులాల వారి గౌరవం మరియు హక్కులను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయనకి విన్నవించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎంపీ గురుమూర్తితో కలిసి రాష్ట్రానికి చెందిన మాజీ మంత్రులు మేరుగ నాగార్జున, ఆదిమూలం సురేష్, మాజీ ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కూమార్ పాల్గొన్నారు.

'హర్ ఘర్ తిరంగ'తో విద్యార్థుల ర్యాలీ

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: 78వ స్వాతంత్ర్య దినోత్సవానికి భారత్ దేశం సిద్ధమైపోయింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపుతో.. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగ, మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో బుధవారం తహసిల్దార్ ఐ.సుబ్రహ్మణ్యం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ భారత ప్రధాని మోదీ పిలుపుతో ప్రతి ఇంటికి జాతీయ జెండా చేరాలని ఉద్దేశంతో భారీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. త్రివర్ణ పతాక యాత్రలు ప్రతి గ్రామంలో ఇంటి నుండి పూర్తి ఉత్సాహంతో, అందరి భాగస్వామ్యంతో బయలుదేరుతున్నాయి. దేశవ్యాప్తంగా 'హర్ ఘర్ తిరంగా' క్యాంపెయిన్ కింద వారం రోజులపాటు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు, విద్యార్థులు భారీ జాతీయ పతాకంతో పురవీధులు ర్యాలీగాసాగింది, ఈ కార్యక్రమంలో మొదటి మండల విద్యాశాఖ అధికారికి రవీంద్రనాథ్, రెండవ మండల విద్యాశాఖ అధికారి ఆవల సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయుడు. కే రమణయ్య, డిప్యూటీ తహసిల్దార్ చంద్రబాబు నాయుడు, రెవిన్యూ సిబ్బంది. విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.

తాగు నీటి కుళాయిల సర్వేను పరిశీలించిన కమిషనర్ మౌర్య

విశాలాంధ్ర-తిరుపతి: ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీటిని సరఫరా చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వేను బుధవారం కమిషనర్ ఎన్.మౌర్య పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సచివాలయంలోని అమెనిటీ సెక్రటరీ, అడ్మిన్ సెక్రటరీ కలిసి వెళ్లి పట్టణంలోని ప్రతి ఇంటిని పరిశీలించి ఆ ఇంటికి కుళాయి కనెక్షన్ ఉన్నదా లేదా? ఉంటే అది రికార్డు నందు నమోదు అయిందా లేదా? నీరు ఏ సమయంలో వస్తుందని తెలుసుకోవాలని అన్నారు. కుళాయి ఉండి రికార్డు నందు నమోదు కానివి, కుళాయి లేకుండా రికార్డులో ఉన్నట్లు చూపబడుతున్నవి, తెలుసుకోవాలని అన్నారు. ఇంటికి ఒక కనెక్షన్ ఉండి రెండుగా నమోదు కాపడినవి, రెండు కనెక్షన్లు ఉండి ఒకటి మాత్రమే నమోదు అయినవి, మీటర్ కనెక్షన్ల పై సమగ్ర సర్వే జరుగుతున్నదని అన్నారు. ఈ సర్వే ముఖ్య ఉద్దేశం నగరంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన శుభ్రమైన నీటిని కుళాయిల ద్వారా అందించాలని ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కమిషనర్ మౌర్య కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ కే.ఎల్.వర్మ, ఆర్ఐలు ప్రకాష్, మధుసూదన్, సచివాలయ కార్యదర్శులు అన్నారు..

జోగి రమేష్ ఇకనైనా డ్రామాలు ఆపండి

-టి.డి.పి ఈడిగ, గౌడ, బిసి సాధికార సమితి తిరుపతి జిల్లా అధ్యక్షుడు వాళదాసరి తోయజాక్షుడు గౌడ్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి : మాజీ మంత్రి జోగి రమేష్ వైసిపిలో అధికారంలో ఉండగా బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం చేశారని, ఇకనైనా మీ డ్రామాలు ఆపండి... అంటూ టి.డి.పి ఈడిగ, గౌడ, బిసి సాధికార సమితి తిరుపతి జిల్లా అధ్యక్షుడు వాళదాసరి తోయజాక్షుడు గౌడ్ మాజీ మంత్రి జోగి రమేష్‌పై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి జోగి రమేష్ గౌడ్ ను సూటిగా ప్రశ్నిస్తున్నాను. మీరు అధికారంలో ఉన్నప్పుడు కన్ను మిన్ను కాదనకుండా అధికార మదంతో బీసీలను గౌడులను నిర్లక్ష్యం చేశారని చెప్పారు. జోగు రమేష్ మీరు అధికారంలో ఉన్నప్పుడు బడుగు బలహీన వర్గాలు, గౌడ్ సామాజిక వర్గం మీకు గుర్తులేదా..? ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీసీలు గౌడ్ సామాజిక వర్గం గుర్తొస్తుందా...! మీరు అధికారంలో ఉన్నప్పుడు బీసీ సామాజిక వర్గాలకు ఏమి చేశారో చెప్పగలరా..? రేపల్లెలో అమర్నాథ్ గౌడ్ అనే అబ్బాయిని కిరాతకంగా కాల్చి చంపిన వైయస్సార్సీపి కార్యకర్తలు చంపారు. బీసీలు గౌడు సామాజిక వర్గం పెద్దలు మీ దగ్గరకు వచ్చి న్యాయం చేయండి అంటే కులం కూడు పెడుతుందా? కుల సంఘాల వల్ల ప్రయోజనం ఏమిటని నిస్సిగ్గుగా నిర్లక్ష్యంగా అవహేళన చేసి మాట్లాడారని అన్నారు. ఆరోజు మీకు బీసీ వర్గాలు ఆత్మ అభిమానం గుర్తుకు రాలేదా..? పైగా అమర్నాథ్ గౌడ్ చంపిన వ్యక్తులకు మద్దతుగా నిలిచారని ప్రశ్నించారు. మీ దగ్గర కూర్చున్న బాధ్యులకు కల్లబొల్లి కబుర్లు చెప్పి తూతూ మంత్రంగా కేసు పెట్టి తప్పించుకునేది నిజం కాదా..? బాధ్యులకు సహాయం చేస్తానని మాయ మాటలు చెప్పి మోసం చేసి దోసెలను రక్షించింది నిజం నిజం కాదా జోగి రమేష్ అంటూ ప్రశ్నించారు. మీరు అధికారాన్ని అడ్డం పెట్టుకొని స్కాములు, భూకబ్జా లు అవినీతి కార్యక్రమాలు చేసి కోట్లాది రూపాయలు సంపాదించింది నిజం కాదా? మీకు సిగ్గ శుద్ధి నీతి నిజాయితీ ఎథిక్స్ విలువలు ఉంటే ఉన్నత న్యాయస్థానాల్లో మీ నిజాయితీ నిరూపించుకోవాలని కోరారు. మీ రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం బీసీలను గౌడ్ సామాజిక వర్గాన్ని మీ అవినీతి కుంభకోణాల్లోకి లాగకండి.. మీరు ఒక రౌడీ గూండా మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి కళ్ళల్లో ఆనందం చూడ్డానికి మా నాయకుడు చంద్రబాబు నాయుడు ఇంటి పై అల్లరి రౌడీ మూకలతో దాడి చేశారని, మీలాంటి అవినీతిపరులకి, రౌడీలకు కబ్జాదారులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా బడుగు బలహీన సామాజిక వర్గాలు ఎవ్వరు మద్దతు తెలపవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు మాకాల దొరబాబు గౌడ్, దేవి మోహన్ గౌడ్, అత్తిరాల భాస్కర్ గౌడ్, తిరకాల రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూర్ నగరంలోని పోలీస్ మైదానములో గురువారం జరగనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాటు చేపట్టారు. జిల్లా పోలీస్ మైదానం జరిగే ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమం బయట విద్యాశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరు కానున్నారు. ఈ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ స్వయంగా పర్యవేక్షించారు. మంత్రి గురువారం పోలీస్ మైదానానికి చేరుకుని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తదుపరి పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. సందర్భం గా వివిధ శాఖలకు సంబంధించి శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేయన్నారు.

గంగవరం సీ ఐ గా ప్రసాద్

విశాలాంధ్ర-గంగవరం: గంగవరం మండల సిఐగా ప్రసాద్ బుధవారం భాధ్యతలు తీసుకొన్నారు. ప్రసాద్ అన్నమయ్యా జిల్లా నుండి ఎక్కడికి రాగ ఇక్కడ పనిచేసిన చిన్నగోవిందు బదిలీ పై చిత్తూరుకు వెళ్లారు.

గుడిపాల నూతన ఎస్సైగా రామ్మోహన్

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండల నూతన ఎస్సైగా రామ్మోహన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గుడిపాల నుంచి కాణిపాకం స్టేషన్కు వెళ్లిన ఆయనను ఎన్నికల ముగిసిన తర్వాత ఉన్నతాధికారులు తిరిగి బదిలీపై గుడిపాలకే నియమించారు, తిరిగి గుడి పాల మండలానికి రావడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రత లకు ఎలాంటి ఆటంకం కలిగించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు, నాటు సారా, గంజాయి, అక్రమ మద్యం విక్రయాలపై ప్రత్యేకంగా నిఘా ఉంచుతామని తెలిపారు.

నేడు 'డయల్ యువర్ ఎమ్మెల్యే' రద్దు

విశాలాంధ్ర-చిత్తూరు: ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ కార్యక్ర మాల నిర్వహణ దృష్ట్యా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆధ్వర్యంలో ఈ గురువారం జరగాల్సిన 'డయల్ యువర్ ఎమ్మెల్యే' కార్యక్రమం వచ్చే గురువారం జరుగుతుందని కమిషనర్ అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని చిత్తూరు నియోజకవర్గ ప్రజలు గమనించాలని కోరారు.

పొలంరెడ్డి అకాల మరణం

నాకు ఎప్పటికీ తీరని లోటు: కురుగొండ్ల

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ అంటేనే పొలంరెడ్డి వెంకటరెడ్డి అని కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. తాను రాజకీయల్లోకి రావడానికి అన్ని విధాల తోడు, నీడగా నిలిచిన వ్యక్తి అని, తాను 2009లో ఎమ్మెల్యేగా పోటీచేసేనంటే దాని వెనుక ఆయన కృషి చెప్పలేని దన్నారు. ఆరోజు నుండి నేటి వరకు తన ప్రతి గెలుపులో ఆయన పాత్ర ఉందన్నారు. అదేవిధంగా 2019 ఎన్నికల్లో పార్టీ, తాను ఓడినా తనకు ధైర్యం చెప్పి తనను ముందుంది నడిపించిన మా వెంకటరెడ్డి మరణ వార్త తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింద న్నారు. పెద్దాయన లేని లోటు తనకు, పార్టీకి తీరని లోటన్నారు.

మహిళలచే పల్లకిలో వరలక్ష్మి విగ్రహం ఊరేగింపు

విశాలాంధ్ర-వెంకటగిరి: వల్లి దేవసేన సమేత షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానము నుండి శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా వెంకటగిరి లోనే తొలిసారిగా మహిళలచే పల్లకిలో వరలక్ష్మి దేవి విగ్రహాన్ని మధ్యాహ్నం 3 గంటలకు ఆలయము నుండి బయలుదేరును తిరువీధులలో ఉత్సవము ఈ కార్యక్రమంలో అష్టోత్తర (108) కలశములతో మహిళలు పాల్గొంటారు అనంతరం శ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయము నందు సామూహిక వరలక్ష్మీ వ్రతం భక్తులచే నిర్వహించబడునులి ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు అందరికీ వరలక్ష్మీదేవి చిత్రపటం మంగళద్రవ్యాలు అయినటు వంటి పసుపు కుంకుమ గాజులు పసుపుదారము అమ్మవారి శేష వస్త్రము తీర్థ ప్రసాదములు స్వీకరించి అమ్మవారి కరుణాకటా క్షములు ఉండాలని నిర్వాహకులు కుసుమ రమేష్, గొల్ల కుంట రాము తెలిపారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఈడీపీ సర్టిఫికెట్లు అందజేత

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ఐఎల్ఓ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా మహిళా ప్రాంగణంలో ఎని మిది రోజులుగా జరుగుతు న్న ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల శిక్షణ బుధవారం ముగిసింది. ముగింపు కార్య క్రమానికి ముఖ్య అతిథులు గా జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఆర్ లోకనాథం, జిల్లా పరిశ్రమల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ మురళి, రీజనల్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్యామ్ మోహన్, డీఆర్డీఏ పీడీ ప్రభావతి మహిళా ప్రాంగణం డీఎం ఫర్జానా హాజరయ్యారు. శిక్షణలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తయారవడానికి కావలసినటువంటి మెలకువలు, వ్యాపార నిర్వహణ శక్తి సామర్థ్యాలు గురించి అలాగే మహిళలు వ్యాపారంలో రాణించటానికి కావలసినటువంటి రుణ సౌకర్యాలు ముఖ్యంగా ముద్ర లోన్స్, అలాగే ఫుడ్ ప్రాసెసింగ్ లోన్స్ గురించి వివరించారు. పరిశ్రమల శాఖ ద్వారా, పవర్ సబ్సిడీ, పరిశ్రమలు కావలసినటువంటి అనుమతులు గురించి అలాగే తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న వ్యాపార అవకాశాల గురించి అలాగే ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీ, మార్కెట్ మెలకువలు, నిర్వహణ శక్తి సామర్థ్యం గురించి, ఖాతా పుస్తకాలు నిర్వహణ, వ్యాపారంలో పాటించవలసినటువంటి నియమ నిబంధనలు గురించి అలాగే ఉత్పత్తి సామర్థ్యం, సేల్స్ మార్కెటింగ్ గురించి శిక్షణ ఇచ్చారు. వివిధ బ్యాంకు వారితో మాట్లాడి పీఎంఈజీపీ పథకంలో భాగంగా రుణ సహాయ సహకారాలు అందించే ఏర్పాట్లు చేస్తామని అతిథులు చెప్పారు. కార్యక్రమంలో ఉత్సాహవంతులైన మహిళలు 30 మంది పాల్గొన్నారు. వారికి ముఖ్య అతిథులు ఈడీపీ సర్టిఫికెట్లు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఐఎల్ఓ మాస్టర్ ట్రైనర్ యచంద్ర రెడ్డి, హేమాద్రి, ఏపీ ఎస్ఎస్డీసీ ట్రైనర్ సునేష, మురళీకృష్ణ ,ఏడీఎస్డీఓ, డీపీఓ, గణేష కోఆర్డినేటర్ మహేష్, ప్రతాప్, మహిళా ప్రాంగణం, ఏపీ ఎస్ఎస్డీసీ సిబ్బంది పాల్గొన్నారు.

కల్లివెట్టు పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట

విద్యార్థుల ఉన్నతే ధ్యేయం-ఎన్.ఆర్.ఐ. రమేష్ రెడ్డి

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: కన్నవారిని ఉన్నఊరిని మరిచిపోకూడదన్న ఉద్దేశంతో జన్మనిచ్చిన గ్రామంలో విద్యార్థుల భవిష్యత్ కొరకు చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహ ఏర్పాటుకు సొంత నిధులు విగ్రహ ఏర్పాటు చేయడం హర్షదాయకం. మండ లంలోని కల్లివెట్టు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ నివాసి, పాఠశాల పూర్వ విద్యార్థి ఉద్యోగ రీత్యా పరాయి దేశం లోని దుబాయ్ ప్రాంతంలో ఉద్యోగరీత్యా ఉన్న నెల్లూరు రమేష్ రెడ్డి, సుధీర, దంపతులు సుమారు 5 లక్షల రూపాయల వ్యయంతో సరస్వతి దేవి ఆలయం నిర్మించి బుధవారం విగ్రహ ప్రతిష్ట చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన గ్రామానికి, చదువుకున్న పాఠశాలకు సేవ చేయాలనే సంకల్పంతో పాఠశాలలో విద్యార్థులకు విజ్ఞానాన్ని పంచే జ్ఞానంతో పాటు విలువలు నేర్చుకోవాలన్నారు. జన్మనిచ్చిన తల్లి దండ్రులను పూజించాలన్నారు. మా ఊరి పాఠశాలకు ఏదోఒకటి చేయాలనే ఉద్దేశంతో ఈ సరస్వతీ దేవి ఆలయం నిర్మించడం నా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రమేష్ రెడ్డి తల్లిదండ్రులు విశ్రాంత మేనేజర్ సుందర్ రెడ్డి, రాజేశ్వరి, విశ్రాంత ఉపాధ్యాయులు హరి గోపాల్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు, కథా రచయిత మునిసురేష్ పిళ్ళై, లక్ష్మీ ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూపేష్ కుమార్, ఉపాధ్యాయులు యువశ్రీ మురళి, నాదెండ్ల మురళి, ఒబ్బుదేవి ప్రసాద్, సురేష్ బాబు, వేణుగోపాల్, లక్ష్మయ్య, దేవేంద్ర, దాసు, మాధవీలత, జగన్నాథం, దీపిక, రామదాసు, శివకుమార్, గిరిధర్ రెడ్డి, ధనంజయులు రెడ్డి, మధురెడ్డి, సర్పంచ్ రాగమ్మ తిరుపాలయ్య తదితరులు పాల్గొన్నారు.

బ్లూమింగ్ బడ్స్‌లో ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-చంద్రగిరి: స్థానిక బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో ముందస్తు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు 1200 అడుగుల త్రివర్ణ పతాకాన్ని చేపట్టి వందే మాతరం, జై భారత్, మేరా భారత్ మహాన్ నినాదాలతో పాఠశాల నుండి నాగలమ్మ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి చంద్రగిరి పట్టణ ప్రజలకు భారత దేశం పట్ల భక్తిని తమ వంతు గొంతు వినిపించారు. ఇందులో దాదాపుగా 500 మంది విద్యార్థినీ విద్యార్థులు 250 పైగా జెండాలను పట్టుకొని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బి.హితేంద్రనాథ్ రెడ్డి ప్రసంగిస్తూ ప్రతి ఏటా స్వాతంత్ర మరియు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇలా ర్యాలీ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తద్వారా విద్యార్థినీ విద్యార్థులలో దేశం పట్ల భక్తిని, సమాజం పట్ల బాధ్యతను, దేశ ప్రజల ప్రజల పట్ల ప్రేమను పెంపొందించవచ్చు అని వివరించారు. అనేక స్వాతంత్ర సమరయోధుల పోరాట ఫలితమే ఈ రోజు మనం జీవిస్తున్నా "సస్యశ్యామలభరిత స్వేచ్ఛా భారతం" అని అలాంటి గొప్ప వ్యక్తుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

డెంగ్యూ నివారణకు ముందస్తు చర్యలు

విశాలాంధ్ర-పుంగనూరు: రాష్ట్రంలో వర్షాకాలం ఆశ్ర మం కావడంతో నిత్యము వర్షాలు కురవడంతో ఎక్కడ చూసినా నీళ్ళు నిలువ ఉండడంతో డెంగు వ్యాధి ప్రభలు చూడడంతో వ్యాధి నివారణ కొరకు హోమియో హాస్పిటల్ ఇన్చార్జ్ నాయక్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్ నందు వ్యాధి నివారణ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది అందులో భాగంగా వ్యాధి నివారణ కొరకు ఏపీజీఈఏ పుంగనూరు నియోజకవర్గ కార్యదర్శి మధుబాల తన సొంత నిధులతో బంధువులను వితరణ చేయడంతో బాలికలకు వ్యాధి నివారణ మందులు దాదాపు 500 మంది విద్యార్థినీలకు అందించడం జరిగింది ఈ సందర్భంగా నాగే నాయక్ మాట్లాడుతూ విద్యార్థినిల సంక్షేమమే లక్ష్యంగా వారిని ఆరోగ్యంగా ఉంచడమే లక్ష్యంగా ముందస్తు చర్యలో భాగంగా డెంగ్యూ జ్వరం రాకుండా నివారణ చర్యలు చేపట్టడం కోసం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు నేటి విద్యార్థులే రేపటి పౌరులు కావున వారిని అన్ని విధాలుగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందనే ఉద్దేశంతో ఇలాంటి అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు ప్రతి ఒక్క విద్యార్థిని ఈ మందులను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రుద్రాణి తదితరులు పాల్గొన్నారు.

వివోలో నగదు రహిత లావాదేవీలు

విశాలాంధ్ర-సత్యవేడు: ప్రతి వివోలో నగదు రహిత లావాదేవీలను నిర్వహించాలని సత్యవేడు గ్రామీణ అభి వృద్ధి సంస్థ (వెలుగు) ఏపీఎం స్వర్ణలత కోరారు. బుధవారం స్థానిక శ్రీశక్తి భవనంలో మండల మహిళా సమైక్య సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భం గా ఏపీఎం స్వర్ణలత మాట్లాడుతూ అవినీతి రహిత ఆర్థిక కార్యకలాపాలకు నగదు రహిత లావాదేవీలు అవసరమ న్నారు. ప్రతి వివో సంఘాల ద్వారా మంజూరు అవుతున్న రుణాలు, చెల్లింపులకు సంబంధించి నగదు రహిత లావాదేవీలను పాటించాలన్నారు. తద్వారా గ్రామ సంఘాల సొమ్ము దుర్వినియోగం అయ్యే అవకా శాలు లేవు అన్నారు. స్వయం సహాయక సంఘాల ఎస్సీ ఎస్టీ మహిళలకు ఉన్నతి పథకంలో వడ్డీ రహిత రుణాలు అందించడం జరుగుతుందన్నారు.2023- 24 సంవత్సరంలో 795 మహిళా సంఘాలకు 80 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు ఇచ్చినట్టు ఆమె గుర్తు చేశారు. అలాగే 1517 సంఘాలకు 8 కోట్ల రూపాయలు శ్రీనిధి పథకంలో రుణాలు అందించామ న్నారు. తదనంతరం ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. అనంతరం మండల మహిళా సమైక్య లావాదేవీలకు సంబంధించి బడ్జెట్ ఆమోదించారు. ఈ నేపథ్యంలో వివో సంఘం లీడర్లు మండల మహిళా సమైక్య నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ క్రమంలో అధ్యక్షురాలుగా కోటీశ్వరి, ఉపాధ్యక్షురా లుగా నందిని, కార్యదర్శిగా మంజుల, ఉపకార్యదర్శిగా పద్మమ్మ,కోశాధికారిగా సుజాత తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల ను వెలుగు అధికారులు, వివో లీడర్లు అభినందించారు. ఈ సమావేశానికి వెలుగు లీగల్ కోఆర్డినేటర్ లక్ష్మయ్య, కోఆర్డినేటర్ పయని, అకౌంటెంట్ కాంచన పలువురు వివో లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘంలో రైతులకు కేవైసీ తప్పనిసరి

విశాలాంధ్ర-తొట్టంబేడు: తంగేళ్లపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యులుగా ఉన్న రైతులు తప్పని సరిగా కేవైసీ చేసుకోవాలని సీఈవో పి.చిరంజీవి రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం డీసీసీబీ అనుబంధముగా ఉన్న తంగేళ్లపాలెం పీఏసీఎస్ లో కంప్యూటరైజేషన్ జరుగుతున్నందున తమ వివరాలను వెంటనే నమోదు చేసుకోవాలన్నారు. సంఘంలో సభ్యత్వం తీసుకుని ఇప్పటివరకు ఏ విధమైన లావాదేవీలు జరుపని సభ్యులు కూడా సంఘములో సభ్యులుగా కొనసాగాలంటే తమ రికార్డులను వెంటనే డిజిటలైజేషన్ చేసుకోవలసి ఉంటుందన్నారు. ఇందుకోసం ఆధార్ కార్డు, పాన్ కార్డ్ జిరాక్సులు రెండు, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, ల్యాండ్ పాసు పుస్తకాలు జిరాక్స్, ఫోన్ నెంబర్ తో సంఘం వద్ద సంప్రదించాలని చిరంజీవిరెడ్డి కోరారు.

కళాసృష్టి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారత ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు కళాసృష్టి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం శ్రీకాళహస్తి పట్టణంలోని కొత్తపేటలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను పలువురు వివరించారు. ఈ కార్యక్రమంలో శుభోదయ కలంకారీ మ్యాక్ సొసైటీ అధ్యక్షురాలు జి.మునిలక్ష్మి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గుమ్మడిపూడి దశరథాచారి, పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంటు కార్యదర్శి రాజేష్, కళాకారులు పి.చెంగలరాయలు, టి.దొరస్వామి, చంద్ర, మునిరాజా, కే.మహేశ్వరి, జి.గీత, కే.కుమారి, ఏ.మాధవి, కరుపాయి, రాజెమ్మ, భాను, ఆనంద్, మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

తిరుమల గోకులంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని తిరుమలలోని గోకులం అతిథిభవనం సర్వసన్నద్ధమైనది.గురువారం ఉదయం 7 గంటలకు జాతీయ జెండాను టీటీడీ ఆదనపు ఈవో సిహెచ్ వెంకటయ్య చౌదరి వినీలాకాశంలో ఎగురవేసి గౌరవ వందనం చేయనున్నారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని అందించనున్నారు. ఈ వేడుకలో తిరుమలలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది పాల్గొంటారు.

సూళ్లూరుపేటలో హర్ ఘర్ తిరంగా

విశాలాంధ్ర- సూళ్లూరు పేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలోని హోలీ క్రాస్ సర్కిల్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు నిర్వహించిన హర్ ఘర్ తిరంగా అనే కార్యక్రమంలో భాగంగా సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమం లో మాట్లాడుతూ, స్వాతంత్రం ఎంతోమంది నాయకుల త్యాగఫలం మనకు వచ్చిందని, 78 సంవత్సరాల స్వతంత్ర భారతావని ఎంత అభివృద్ధి చెందిందని తెలియజేశారు. అదేవిధంగా పిల్లలకు చిన్నప్పటి నుంచే దేశభక్తి మీద అవగాహన కల్పించాలని, హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరి ఇంటి మీద జాతీయ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. పై కార్యక్రమంలో తిరుమూర్ సుధాకర్ రెడ్డి, ఆకుతోట రమేష్, ఆదినారాయణ రెడ్డి, పచ్చ మాధవ నాయుడు, కిషోర్,చిట్టేట్టి పెరుమాళ్, అలవల శ్రీనివాసులు,లోకేష్ నాయుడు,వాకిచర్ల రమేష్,శ్రీనివాసులు,చీమల దిన్నెరమణయ్య, అలీ,చెన్నం శ్రీనివాసులు వీరితోపాటు తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంబియు హైమావతికి డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర-చంద్రగిరి: మోహన్ బాబు యూనివర్సిటీలో గత 27 సంవత్సరాలుగా పనిచేస్తూ ప్రస్తుతం నర్సింగ్ కళాశాలలో పనిచేయుచున్న బి. హైమావతి గ్రంథాలయ శాస్త్రంలో ఇంపాక్ట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ఆన్ రీడింగ్ హాబిట్స్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్ ఆన్ యూనివర్సిటీస్ లొకేటెడ్ ఇన్ చిత్తూరు జిల్లా ఏ స్టడీ అనే అంశంలో పరిశోధన చేసినందుకు గాను పి.హెచ్.డి డిగ్రీ ప్రధానం చేసినట్లు భారతీయార్ యూనివర్సిటీ కోయంబత్తూర్ పరీక్షల నియంత్రణ అధికారి తెలియజేశారు. ఈమె తన సిద్ధాంత వ్యాసాన్ని ప్రొఫెసర్ కొంగర సురేంద్ర బాబు యస్.వి. యూనివర్శిటీ ప్రధాన గ్రంథాలయ అధికారి పరివేక్షణలో పరిశోధనను గావించారు. తన పరిశోధన పూర్తి కావడానికి సంపూర్ణ సహాయ సహకారాలను అందించిన యం.బి.యు కులపతి మంచు డాక్టర్ మోహన్ బాబు మరియు ప్రొఛాన్సలర్ మంచు విష్ణు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి పెద్ద పీట

- ముక్కంటి ప్రసాదంలో కోవాకు చోటు
- ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి పెద్దపీట వేస్తామని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చెప్పారు. ఇకపై ముక్కంటి ప్రసాదంలో శ్రీకాళహస్తి కోవాకు చోటు కల్పించనున్నామని హామీ ఇచ్చారు. పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో బుధవారం ది కాళహస్తి కో-ఆపరేటివ్ పాల సరఫరా సంఘం లిమిటెడ్స్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... శ్రీకాళహస్తిలో వ్యవసాయం తర్వాత పాడి పరిశ్రమ ద్వారా రైతులు ఉపాధి పొందుతున్నారని తెలిపారు. మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో పాడి రైతులను ఆదుకునేందుకు కో-ఆపరేటివ్ మిల్క్ సొసైటీని ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. తాను కూడా పాడి రైతులకు అధిక లాభం వచ్చేలా ప్రోత్సాహకాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. పాలకు గిట్టుబాటు ధరను కల్పించడంతోపాటు పాడి రైతులకు రుణ సదుపాయం కూడా కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పాల సొసైటీకి వచ్చే ప్రతి పాల చుక్కను పాలకోవాగా మార్చి అధిక రాబడులు తీసుకొచ్చేలా కార్యాచరణ సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం పాలసొసైటీ ఇస్తున్న లీటర్‌కు రూ. 32ను రూ.42కు పెంచేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి పాల సొసైటీని అనుబంధం చేసి ముక్కంటి తీర్థప్రసాదంలో పాలకోవాను చేరుస్తున్నట్లు తెలిపారు. పాల సొసైటీ అభివృద్ధికి గాను పాడి రైతులకు మూడు ఎకరాల భూమిని కేటాయించి పాల సొసైటీ అభివృద్ధి చెందే విధంగా కార్యాచరణ చేపడతామన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కేంద్ర మంత్రులతో కలిశానని పాడి రైతులకు పాల సొసైటీ అభివృద్ధికి కేంద్రం ఇచ్చే నిధుల గురించి తెలుసుకున్నానని... వాటిని పాల సొసైటీకి పాడి రైతులకు అదే విధంగా కృషి చేస్తున్నానని తెలియజేశారు. ప్రతి ఆరు నెలలకు ఒక పర్యాయం ఇలాంటి సమావేశాలు నిర్వహించి పాడి రైతుల కష్టాలను తెలుసుకొని వాటిని తీర్చే విధంగా కార్యాచరణ చేపడతామని తెలియజేశారు. ప్రతి పాడి రైతు కష్టం తెలుసుకొని అండగా నిలబడతానని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో పాల సొసైటీ చైర్మన్ మునగాల మధుసూదన్ రావు, సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలసిన గంగవరం, వి.కోట సిఐలు

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డిని గంగవరం అర్బన్ సీఐ బి. ప్రసాద్ మరియు వీ.కోట సిఐ సోమశేఖర్ రెడ్డిలు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పోలీస్ శాఖ చేపట్టిన బదిలీల్లో భాగంగా అన్నమయ్య జిల్లా నుంచి గంగవరంనకు సిఐగా ప్రసాద్, అదేవిధంగా కర్నూలు జిల్లా నుంచి వీ.కోటకుసోమశేఖర్ రెడ్డిలు సిఐలుగా విచ్చేశారు. దీంతో మొదటిసారిగా ఎమ్మెల్యే కార్యాలయంలో అమరనాథ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.

జాతీయ జెండాను గౌరవిద్దాం

విశాలాంధ్ర-కార్వేటినగరం: జాతీయ జెండాని గౌరవించి ప్రతి ఒక్కరూ దేశ భక్తిని చాటుకుందామని ఎంపీపీ లతబాలాజీ అన్నా రు. మండల కేంద్రంలో పంచాయతీ కార్యాలయం నుంచి బ్రాహ్మణ వీధి, మండపం వీధి, బాజార్ విధి మీదుగా పోలీస్ స్టేషన్ వరకు గురువారం విద్యార్థులతో పాటు అధికారులు, పాధ్యాయులు కలిసి హర్ ఘర్ తిరంగాలో భాగంగా 125 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జాతీయ నాయకుల త్యాగఫలితమే నేటు ఈ స్వాతంత్ర్యదినోత్సవ వేదులని గుర్తు చేశారు. దేశ ఔనత్యాన్ని తెలిపేందుకు ప్రతి ఇంటిపై త్రివర్ణ జెండా ఎగురవేయాలని తెలిపారు. ఈ విషయం ప్రతి భారతీయుడికి తెలియ జేసేందుకు విద్యార్థులతో కలసి గ్రామ వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఇదే స్ఫూర్తితో నేడు పంద్రాగస్టు వేడుకలను ఘనంగా జరుపు కోవాలని సూచించారు. అనంతరం ఇన్చార్జి ఎంపీడీవో లక్ష్మీపతి ఆధ్వర్యంలో ర్యాలీని ప్రారంభించారు. ఈ క్రమంలో భాగంగా జాతీయ నాయకుల వేషధారణలో ఉన్న విద్యార్థులను ఎంపీపీ లతబాలాజీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు విజయకుమార్, మనోజ్కుమార్, సర్పంచ్ ధనంజయవర్మ, ఉపాధ్యాయులు, కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది. విద్యార్థులు పలువురు పాల్గొన్నారు. మండలంలోని డీఎం పురం, ఇందిరా కాలనీలోని పాఠశాలలో కూడా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

'హర్ ఘర్ తిరంగా' జాతీయ భావాన్ని పెంపొందిస్తోంది

విశాలాంధ్ర-కార్వేటినగరం: హర్ ఘర్ తిరంగా తిరంగా ప్రతి పౌరుడిలో దేశ భక్తిని పెంపొందిస్తోందని మండల తహసీల్దార్ భగవతి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ విభాగం అధ్వర్యంలో ఆజాది కాఅమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసీల్దార్ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా ప్రతి పౌరుడిలో దేశభక్తి యొక్క లోతైన భావాన్ని రేకెత్తిస్తుందని, మన జాతీయ జెండా యొక్క ప్రాముఖ్యతపై మరింత అవగాహన పెంపొందించడానికి కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయులురెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మన జాతీయ జెండాను గౌరవించాలని, ప్రతి జాతీయ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ధనంజయరెడ్డి విద్యార్థులచే త్రివర్ణ పతాకాన్ని ఎగురు వేస్తానని, మన స్వాతంత్ర సమర యోధులు, అమర వీరుల స్ఫూర్తిని గౌరవిస్తానని అదే విధంగా భారత దేశ అభివృద్ధికి నన్ను నేను అంకితం చేస్తానని ప్రమాణం చేయించారు. ఈ క్రమంలో భాగంగా విద్యార్థులు త్రివర్ణ పతాకాలతో ర్యాలీ చేపట్టారు. అనంతరం తహసీల్దార్ భగవతిని శాలువలు కప్పి పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలసుబ్రమణ్యం ఆచారి, అధ్యాపకులు డాక్టర్ సుబ్బారావు డాక్టర్ హరిబాబు, ఎస్. కార్తీక్.భార్గవి. వ్యాయామ పాధ్యాయులు జోగి ప్రసాద్ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

పిచ్చాటూరులో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర-పిచ్చాటూరు: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీని బుధవారం పిచ్చా టూరు మండల కేంద్రంలో ఎంపీడీవో రాధా రాణి, తాసిల్దారు రమేష్ బాబు, ఎంఈఓ హేమమాలిని ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, స్వాతంత్రం ఎంతోమంది నాయకుల త్యాగఫలం మనకు వచ్చిందని, 78 సంవత్సరాల స్వతంత్ర భారతావని ఎంత అభివృద్ధి చెందిందని తెలియజేశారు. అదేవిధంగా పిల్లలకు చిన్నప్పటి నుంచే దేశభక్తి మీద అవగాహన కల్పించాలని, హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరి ఇంటి మీద జాతీయ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు,వీఆర్వోలు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉప రాష్ట్రపతి, సీఎం పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: స్వర్ణ భారత ట్రస్ట్ 23 వ వార్షికోత్సవానికి ఈనెల 17వ తేదీ భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ కర్ సతీ సమేతంగా హాజరు కానున్నారని, 19వ తేదీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీ సిటీ ని సందర్శించనున్నారని, పర్యటనను అధికారులందరూ సమన్వయం తో సమిష్టిగా పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంక టేశ్వర్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు బుధవారం ఎస్పీ సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ మౌర్య, డీఆర్ఓ పెంచల్ కిషోర్ లతో కలసి ఉప రాష్ట్రపతి, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉప రాష్ట్రపతి నెల్లూరు జిల్లా వెంకటాచలంలో జరిగే స్వర్ణ భారత ట్రస్ట్ 23 వ వార్షికోత్సవానికి హాజరు కానున్నారని, రేణిగుంట ఎయిర్పోర్ట్ నందు లైజనింగ్ పటిష్టంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే ఈ నెల 19 వ తేదీన శ్రీసిటీ సందర్శన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం, పోలీసులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన కోసం పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. రేణిగుంట ఎయిర్పోర్ట్, శ్రీ సిటి నందు హెలిప్యాడ్, పార్కింగ్ వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల పార్కింగ్ సమస్య లేకుండా చూడాలన్నారు. ఎక్కడ ట్రాఫిక్ ఇబ్బంది రాకుండా చూసుకోవాలని, పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బి అధికారులు కలిసి పరిశీలన చేసి బ్యారికేడ్ లు ఏర్పాటు ను పూర్తి చేయాలన్నారు. హెలిప్యాడ్ నుంచి కాన్వాయ్ వెళ్లేటప్పుడు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలనన్నారు. ఫైర్ సేఫ్టీ జాగ్రత్తగా నిర్వహించా లన్నారు. ఈ కార్య క్రమానికి వచ్చే ప్రజలకు ముందుగానే స్నాక్స్, త్రాగు నీరు పంపిణీ చేయాలన్నారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు, రిసెప్షన్ సెంటర్ పాయింట్ పక్కాగా ఏర్పాటు చేపట్టాలన్నారు. నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో అడిషనల్ ఎస్పీలు వెంకట్రావు, విమల కుమారి, సెబ్ అదనపు ఎస్పీ రాజేంద్ర, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజా రఘువీర్, సివిల్ సప్లై మేనేజర్ సుమతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.శ్రీహరి, శ్రీ సిటీ జనరల్ మేనేజర్ నారాయణ భగవాన్, ఏపిఐఐసి జెడ్.ఎం చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతి మండలంలో సివిల్ రైట్స్ డే తప్పక నిర్వహించండి

ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లం ఆనంద్ ప్రకాష్

విశాలాంధ్ర - తిరుపతి :సివిల్ రైట్స్ చట్టం అమలు సక్రమంగా, సివిల్ రైట్స్ డే మండల స్థాయిలో తప్పక ప్రతి నెలాఖరు రోజున తప్పక జరపాలని, పోలీస్ యంత్రాంగం, సంబంధిత అధికారులు పాల్గొనాలని ఆం.ప్ర ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లం ఆనంద ప్రకాశ్ పేర్కొన్నారు. బుధ వారం సాయంత్రం స్థానిక ఆర్డీఓ కాన్ఫరెన్స్ హాల్ నందు ఎస్సీ కమిషన్ సభ్యులు తిరుపతి డివిజన్ తాశిల్దార్లు, పోలీస్ అధికారులతో సివిల్ రైట్స్‌డే పై సమీక్షిస్తూ ప్రతి నెలా ఆఖరు రోజున సివిల్ రైట్స్ డే తప్పక నిర్వహించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ లపై అట్రాసిటీ లు జరగకుండా వారికి భద్రత మన రాజ్యాంగం నుండి కల్పించబడింది అని, అసమానతలు ఉండరాదని అన్నారు. పేద వారిపై ఎస్సీలపై ఎలాంటి దౌర్జన్యాలు జరగరాదని, అలాంటివి రిపోర్ట్ అయినప్పుడు నిబంధనల మేరకు తప్పక చర్యలు పోలీస్, రెవెన్యూ తదితర సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. 67 లక్షల రూపాయలు పెండింగ్ కంపెన్సేశన్ ఉన్నవాటిని త్వరితగతిన క్లియర్ చేయాలని, నిధుల కొరత ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.కొన్ని చోట్ల సివిల్ రైట్స్ డే బాగా జరుగుతున్నాయని, మరికొన్ని చోట్ల ఇంకా సక్రమంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీఓ నిషాంత్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య, అట్రాసిటీ డిఎస్పీ లు, తాసిల్దార్లు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థి మృతిని తీవ్రంగా పరిగణించాలి

చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు

విశాలాంధ్ర- చిత్తూరు : పశ్చిమ బెంగాల్‌లో వైద్య విద్యార్థి ఘటన ను తీవ్రంగా పరిగణించాలని చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో ఉమెడికల్ కాలేజీ సెమినార్ రూమ్‌లో వైద్య విద్యార్థి అమానవీయంగా మృతి చెందిన తనను తీవ్రంగా కలిచివేసిందని పేర్కొన్నారు. ఈ విషాద సంఘటన పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి వైద్య విద్యార్థులకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు.

మాజీ సైనికుల సేవలు ప్రశంసనీయం: కమిషనర్

విశాలాంధ్ర- తిరుపతి: దేశానికి విశేష సేవలు అందించిన మాజీ సైనికుల సేవలు ప్రశంసనీయమని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. హర్ ఘర్ తిరంగా లో భాగంగా మహిళా వర్శిటీలో గల ఇందిరా ప్రియ దర్శిని ఆడిటోరియం నందు బుధవారం వీరనారీమణులు, మాజీ సైనికులకు సత్కార కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ దేశ ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన వీరంద రినీ స్మరించుకోవ డం, వారిని సన్మా నించు కోవడం చాలా సంతోషం గా వుందని అన్నారు. ఎందరో త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం లభించిందని వారి వ్యక్తిత్వాలను పిల్లలకు నేర్పించాలని కోరారు. తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ప్రతి ఒక్కరూ తమ విధిగా భావించి నగర శుభ్రతకు సహకరించాలని కోరారు. మహిళా వర్శిటీలో నిర్వహించిన ఇటువంటి గొప్ప కార్యక్రమానికి హాజరవ్వడం చాలా సంతోషంగా వుందన్నారు. సైనికుల వీర మరణం దేశానికి, వారి కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా వర్శిటీలో విసిఆచార్య ఉమ, రిజిస్ట్రార్ రజని, ఏఎస్పీ కులశేఖర, టూరిజం శాఖాధికారి రమణ ప్రసాద్, జిల్లా పర్యాటక శాఖాధికారి రవీంద్రనాథ్ రెడ్డి, వే ఫౌండేషన్ ప్రతినిధి అంకయ్య, మాజీ సైనికుల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.